


వీర్నపల్లి: వన్‌పల్లిలో నృత్యం చేస్తున్న జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూల, మహిళలు, వన్‌పల్లిలో కేటీఆర్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

# ప్రగతికి పట్టం కట్టండి

- అభివృద్ధి ప్రదాత కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల విస్తృత ప్రచారం



గంభీరావుపేట: లింగన్నపేటలో కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నేతలు



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి రజక సంఘ నేతలతో రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రమేశ్, బీఆర్‌ఎస్ సీనియర్ నేత తిరుపతి,ప్రజాప్రతినిధులు,నేతలు

వీర్నపల్లి, నవంబర్ 20: తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి కేసీఆర్‌కు పట్టం కట్టాలని జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల పేర్కొన్నారు. సోమవారం వన్‌పల్లిలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే సత్తా కేసీఆర్‌కు తప్ప మరెవ్వరికీ లేదన్నారు. అంతకు ముందు ముఖ్య కూడలిలో మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సర్పంచ్ జోగినిపల్లి లత, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, వైశ్య సంఘం మండలాధ్యక్షుడు గుండా చిన్న మల్లేశం, గ్రామాధ్యక్షుడు దేవయ్య, నేతలు మల్లేశం, సత్యం, మల్లారెడ్డి, రవి, సంతోష్, రాజిరెడ్డి, వెంకటేశ్, సతీశ్ ఉన్నారు.

## కేటీఆర్‌కు పట్టం కడుదాం..

గంభీరావుపేట, నవంబర్ 20: లింగన్నపేటలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నేతలు కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంత్రి కేటీఆర్‌కు పట్టం కడుతూ అభివృద్ధిని కొనసాగించుకుందామని కొత్త మ్యానిఫెస్టోతో ఓట్లను అభ్యర్థించారు. లింగన్నపేట పరిధి సేవాలాల్ తండా, డబుల్ బెడ్రూం కాలనీ, గుర్రపు మాల కాలనీలో ఓటర్లు ముక్త కంఠంతో కేటీఆర్‌కు ఓటు వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబాసి రాజు, గ్రామాధ్యక్షుడు బిల్ల గోపాల్, నేతలు లింగన్నగారి దయాకర్‌రావు, దొందినేని వెంకట్రావు, తలారి అంజయ్య, బిందె కృష్ణమూర్తి గౌడ్, పాపారావు, చారి, మెండె సుమన్, గోపాల్‌రావు, రాజు, యూత్ సభ్యులు ఉన్నారు.

## సిరిసిల్ల విలీన గ్రామాల్లో..

సిరిసిల్ల రూరల్, నవంబర్ 20: మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నేతలు, కౌన్సిలర్లు పిలుపునిచ్చారు. సోమవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, జ్యోతినగర్, ముష్టిపల్లి, పెద్దూరు, సర్దాపూర్, బోనాల, చిన్నబోనాల, జగ్గరావుపల్లె, సర్దాపూర్, డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయాల్లో ఇంటింటా తిరుగుతూ మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్యా రెడ్యానాయక్, పోచవేణి సత్య, పోచవేణి ఎల్లయ్యయాదవ్, పాతూరి రాజిరెడ్డి, కల్లూరి లత, మధు, ఒగ్గు ఉమారాజేశం, బుర్ర లక్ష్మి, మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లికార్జున్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, నేతలు గంద్ర రమేశ్‌రావు, జూపల్లి శ్రీనాథరావు, బూర నరేశ్‌కుమార్, గుగ్గిల్ల అజయ్, బూర తిరుపతి, నర్మేట ప్రభుదాస్, కోల నర్సయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, షేక్ అలీ, కంది భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## తంగళ్లపల్లి మండలంలో జోరుగా ..

సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత, మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తంగళ్లపల్లి ఎంపీపీ పడిగెల మానస కోరారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. మ్యానిఫెస్టో పత్రాలను పంచుతూ, కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ నేతలు ప్రత్యేక టీంలుగా ఏర్పడి వార్డుల వారీగా ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, పడిగెల రాజు, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, విజేందర్‌రెడ్డి, చందు, సద్ద రోజా, సాహేద బేగం, నస్రీన్, ఉమాశంకర్, అనిల్‌గౌడ్, పరశురాములు, భిక్షపతి, ఎండీ హమీద్, జగత్, దొంతినేని చంద్రారావు, తాండ్ర రవీందర్‌రావు, బొబ్బల మల్లేశం, మీసాల కృష్ణ ఉన్నారు. డైనమిక్ ఫౌండేషన్ సభ్యులు తంగళ్లపల్లి మండలంలో ఇంటింటా మ్యానిఫెస్టో పత్రాలను అందిస్తూ, కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ చైర్మన్ దుబ్బాక రమేశ్, సభ్యుడు శ్రీనివాస్, ఎంపీటీసీలు కర్కబోయిన కుంటయ్య, బైరినేని రాము ఉన్నారు.

## కేటీఆర్‌కే రజక సంఘాల మద్దతు

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు, సిరిసిల్లలో మంత్రి కేటీఆర్‌కు రజక సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని రజక సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం తంగళ్లపల్లి మండల కేంద్రం, మండెపల్లితో పాటు పలు గ్రామాల్లో జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేశ్‌తో కలిసి రజక సంఘాలతో సమావేశమై మాట్లాడారు. మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు పలుకుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేశామన్నారు. కేటీఆర్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత పెద్దూరి తిరుపతి, సర్పంచులు అంకారపు అనిత, గనప శివజ్యోతి, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, డాక్టర్ నక్క రవి, గనప మదన్‌రెడ్డి, తంగళ్లపల్లి దేవయ్య, గుర్రం కిషన్, రజక సంఘ నేతలు ఉన్నారు.



సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలోని ఇందిరానగర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు, నేతలు





సిరిసిల్ల రూరల్: కేసీఆర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న విండో చైర్మన్ జీల కిషన్, బీఆర్‌ఎస్ నేత రమణారావు, నేరెళ్లలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ పడిగెల మానస, ప్రజాప్రతినిధులు, నేతలు

## సబ్బండ వర్ణాల సంక్షేమానికి కృషి



దుమాలలో బీఆర్‌ఎస్‌కు మద్దతు పలుకుతున్న రెడ్డి సంఘం సభ్యులు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 20: సబ్బండ వర్ణాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు తెలిపారు. సోమవారం వెంకటాపూర్‌కు చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు బీఆర్‌ఎస్‌కు మద్దతు పలికారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు కోల నర్సయ్య, పులి రమేశ్, మేడిశెట్టి శ్రీనివాస్, గొట్టె సురేందర్ ఉన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



ర్యాలీగా వస్తున్న శ్రీ కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు

తెలంగాణ చౌక్, నవంబర్ 20: రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని శ్రీ కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ రాజురెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి స్కూల్ ఆధ్వర్యంలో నేతన్న చౌక్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌక్ వరకు విద్యార్థులతో ఓటు హక్కు అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లందరూ విధిగా ఓటు హక్కు వినియోగించుకుని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ఇక్కడ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి అండగా ఉండాలి



ముస్తాబాద్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ముస్తాబాద్, నవంబర్ 20: తొమ్మిదేళ్లలో మండలంలో జరిగిన అభివృద్ధిని చూసి మంత్రి రామన్నకు అండగా ఉండాలని, మరింత అభివృద్ధి జరుగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఎంపీపీ జనగామ శరత్‌రావు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపురావు ఓటర్లను కోరారు. సోమవారం ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పూర్ణచందర్‌రావు ('చందు) సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, రాజేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేరుగు యాదగిరి గౌడ్, సెస్ మాజీ డైరెక్టర్ విజయ రామారావు, డాక్టర్ చంద్రశేఖర్‌రావు, జెల్ల వెంకటస్వామి, చిట్నేని అంజన్‌రావు, సీహెచ్ నర్సింగరావు, చీటి జితేందర్‌రావు, నర్సింహారెడ్డి, సర్వర్ పాషా, కొమ్ము బాలయ్య, సంతోష్‌రావు, చెవుల మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, బత్తుల అంజయ్య మట్టరాణి, దబ్బెడ రేణుక, కుర్ర సావిత్రి పాల్గొన్నారు.



పోతుగల్‌లో మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రదర్శన ఇస్తున్న చిందు కళాకారులు